# రాష్ట్ర ప్రణాళికలు

## 7వ పంచవర్ష ప్రణాళిక (1985–90)

1. ఏడో ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం ఎన్ని ప్రధాన లక్ష్యాలతో ప్రారంభించింది?

జ: **3. అవి.. 1) ఆహారం (Food). 2) ఉపాధి (work), 3) ఉత్పాదకత (Produ-ctivity)**

2. 7వ ప్రణాళిక పరివ్యయం?

జ: **రూ.5,560 కోట్లు**

3. ఏడో ప్రణాళికకు కేంద్రం అందించిన వాటా? జ: **రూ. 1957 కోట్లు**

4. ఏడో ప్రణాళిక వాస్తవిక వ్యయం?

జ: **రూ. 5978 కోట్లు**

5. ఏడో ప్రణాళికలో అత్యధిక కేటాయింపులు ఏ రంగానికి చేశారు?

జ: **సామాజిక కమ్యూనిటీ సేవలు (29.17 శాతం)**

6. ఏడో ప్రణాళికలో రెండో అత్యధిక కేటా యింపులు ఏ రంగానికి చేశారు?

జ: **నీటి పారుదల రంగం (24.23 శాతం)**

7. ఏడో ప్రణాళికలో మిగతా రంగాల కేటా యింపులు?

జ: **విద్యుత్ రంగం (17.20 శాతం), రవాణా–కమ్యూనికేషన్ (10.20 శాతం), గ్రామీణాభివృద్ధి (8.44 శాతం)**

8. ఏడో ప్రణాళికలో ఆశించిన వృద్ధి లక్ష్యం?

జ: **5 శాతం**

9. ఏడో ప్రణాళికలో సాధించిన వృద్ధి లక్ష్యం ఎంత ? జ: **6.02 శాతం**

10. ఆంధ్రప్రదేశ్‌లో స్కూల్ హెల్త్ ప్రోగ్రాం ప్రారంభించిన సంవత్సరం? జ: **1985**

11. 'ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్' ఏ ప్రణాళికలో ప్రారంభమైంది?

జ: **ఏడో ప్రణాళిక (1986)**

12. 'ఆంధ్రప్రదేశ్ బేవరేజస్ లిమిటెడ్' ఏ ప్రణాళికలో, ఎప్పుడు ప్రారంభించారు?

జ: **ఏడో ప్రణాళిక, 1986లో**

13. ఫెర్టిలైజర్ సిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎఫ్‌సిఐ)ను రామగుండం (కరీంనగర్ జిల్లా)లో ఎప్పుడు ఏర్పాటు చేశారు?

**జ: 1986లో ( ఏడో ప్రణాళిక)**

14. తెలుగు బాలల, మహిళల ప్రాంగణాలు ఎప్పుడు ప్రారంభమయ్యాయి?

**జ: 1986–87లో (ఏడో ప్రణాళిక)**

15. 1985–86లో గ్రామీణ ప్రాంతాల అభి వృద్ధి కోసం ఏర్పాటు చేసి, నిధులు కేటా యించిన పథకం పేరు?

**జ: తెలుగు గ్రామీణ క్రాంతి పథకం (ఏడో ప్రణాళిక)**

16. రైతుల రుణ అవసరాలు ఒకే చోట తీర్చ డానికి సహకార రంగంలో ఏర్పాటు చేసిన విధానం పేరు?

**జ: ఏక గవాక్ష పద్ధతి ( సింగిల్ విండో సిస్టం), 1986లో**

17. సింగిల్ విండో సిస్టంను సూచించినవారు?

**జ: మోహన్ కందా**

18. తెలుగు గంగ ప్రాజెక్టును ఏ ప్రణాళిక కాలంలో పూర్తి చేశారు? **జ: ఏడో ప్రణాళిక**

19. తెలుగు గంగ ప్రాజెక్ట్ ఉద్దేశం?

**జ: తమిళనాడు రాష్ట్రానికి తాగునీరు అందించడం**

20. ఇచ్చంపల్లి, పులిచింతల, భీమా ప్రాజె క్టులను ఏ ప్రణాళిక కాలంలో శంకుస్థాపన చేశారు? **జ: ఏడో ప్రణాళిక**

21. ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభమైన సంవత్సరం?

**జ: 1984 (ఈ పథకాన్ని కేంద్రం 1995లో ప్రారంభించింది)**

22. కంప్యూటరైజ్డ్ ల్యాండ్ రికార్డ్స్ (CLR) (భూముల కంప్యూటరీకరణ)ను కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభించింది?

**జ: 1988–89లో**

23. భూముల కంప్యూటరీకరణ (CLR)ను రాష్ట్రంలో ఏ పేరుతో పిలుస్తున్నారు?

**జ: భూభారతి**

24. కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథ కాన్ని ఎన్నో తరగతి వరకు కల్పిస్తుంది?

**జ: 8వ**

25. 9, 10 తరగతుల విద్యార్థులకు మిడ్- డే- మీల్స్ (MDS) ప్రోగ్రాం నిధులు అందిం చేది? **జ: రాష్ట్ర ప్రభుత్వం**

26. 'తెలుగు విజ్ఞాన పారితోషిక పథకం' ఉద్దేశం?

**జ: విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడం. (ఏడో ప్రణాళిక కాలంలో ఏర్పాటు చేశారు)**

27. ఏడో ప్రణాళిక చివరి నాటికి ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎంతకు చేరింది?

**జ: 120 లక్షల టన్నులు**

28. ఏడో ప్రణాళిక అంతానికి సాధించిన అదనపు విద్యుత్ సామర్థ్యం?

**జ: 669 మెగావాట్లు**

**వార్షిక ప్రణాళికలు (1990–1992)**

29. ఏడో ప్రణాళిక తర్వాత ఏర్పాటైన ప్రణాళికలు? **జ: వార్షిక ప్రణాళికలు**

30. ఏడో ప్రణాళిక అనంతరం ఎనిమిదో ప్రణా ళికను ఎందుకు రూపొందించలేదు?

**జ: రాజకీయ అనిశ్చితి, ఆర్థిక సంక్షోభం కారణంగా**

31. జాతీయ స్థాయిలో ఆర్థిక సంస్కరణలు ఎప్పుడు ప్రవేశపెట్టారు? **జ: 1991లో**

32. నూతన ఆర్థిక సంస్కరణల వల్ల ఏ రంగం పాత్ర పెరిగింది? **జ: ప్రైవేట్ రంగం**

33. నూతన ఆర్థిక సంస్కరణల వల్ల ప్రణాళిక పాత్ర ఏ విధంగా మారింది?

**జ: నామమాత్రంగా**

34. ప్రైవేట్ రంగానికి మార్గనిర్దేశాలు సూచించ డానికి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రణాళిక విధానం?

**జ: సూచనాత్మక**

35. సూచనాత్మక ప్రణాళిక వల్ల ప్రయోజనం?

**జ: వికేంద్రీకరణ**

36. ఏడో ప్రణాళిక అనంతరం ఏర్పాటు చేసిన వార్షిక ప్రణాళికలు ఎన్ని?

**జ: 2 అవి..i) 1990-91 ii) 1991-92**

37. మొదటి వార్షిక ప్రణాళిక (1990–91 వ్యయం ఎంత? **జ: ₹1508 కోట్లు**

38. రెండో వార్షిక ప్రణాళిక (1991–92) వ్యయం? **జ: ₹1674 కోట్లు**

39. నూతన ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో అమలు చేసిన మొదటి ప్రణాళిక?

**జ: ఎనిమిదో ప్రణాళిక**

40. ఎనిమిదో ప్రణాళికలో దేనికి ప్రాధాన్యం ఇచ్చారు? **జ: మానవ వనరులు**

41. ఎనిమిదో ప్రణాళిక లక్ష్యాలు?

**జ: జనాభా పెరుగుదలను నియంత్రించడం, ఆరోగ్య సదుపాయాలు కల్పించడం, నిరక్ష రాస్యతను నిర్మూలించడం, ఉద్యోగ అవకా శాలు కల్పించడం, సాగునీరు అందించడం.**

42. ఎనిమిదో ప్రణాళిక పరివ్యయం?

**జ: ₹11,847 కోట్లు**

43. ఎనిమిదో ప్రణాళికకు కేంద్రం అందించిన వాటా? **జ: ₹3549 కోట్లు**

44. ఎనిమిదో ప్రణాళిక మొత్తం ఖర్చు?

**జ: ₹ 13,606 కోట్లు**

45. ఎనిమిదో ప్రణాళికలో అత్యధిక కేటాయింపులు ఏ రంగానికి చేశారు?

**జ: విద్యుత్ రంగం (26.72 శాతం)**

46. ఎనిమిదో ప్రణాళిక కేటాయింపులు వరుసగా..?

జ: **విద్యుత్ రంగం – 26.72 శాతం, నీటి పారుదల రంగం – 25.50 శాతం, సామా జిక, కమ్యూనిటీ సేవలు – 18.23 శాతం, రవాణా, కమ్యూనికేషన్ రంగం – 12.39 శాతం**

47. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్థూల ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణ విధానాలను ఏ ప్రణాళికా కాలంలో అమలు చేసింది? **జ: ఎనిమిదో ప్రణాళిక**

48. ఎనిమిదో ప్రణాళికలో ఆశించిన వృద్ధి లక్ష్యం? **జ: 5.6 శాతం**

49. ఎనిమిదో ప్రణాళికలో సాధించిన వాస్తవ వృద్ధి? **జ: 6.68 శాతం**

50. CMEY- (Chief Minister Employement Yojana - ముఖ్య మంత్రి యువశక్తి పథకం) ఎప్పుడు ప్రారంభించారు?

జ: **1996 డిసెంబర్ 1 (ఎనిమిదో ప్రణాళికలో)**

51. జన్మభూమి కార్యక్రమం ఎపుడు ప్రారంభమైంది? **జ: 1997, జనవరి 1**

52. జన్మభూమి కార్యక్రమం ఏ దేశం నుంచి స్వీకరించారు?

జ: **దక్షిణ కొరియా Model "Semul Undung పథకం'' నమూనా**

53. 'ప్రతి చిన్నారికి ఆరోగ్యం' అనే నినాదం ఏ ప్రణాళికలో తీసుకున్నారు? **జ: 8వ ప్రణాళిక**

54. విద్యుత్ సంస్కరణల కోసం వేసిన కమిటీ?

**జ:హితేన్ భయ్యా కమిటీ (1995)**

55. రాష్ట్రంలో తొలిసారిగా ప్రైవేటు రంగంలో 210 మెగావాట్ల విద్యుత్‌ను ఏ ప్రణాళికలో ఉత్పత్తి చేశా రు? **జ: 8వ ప్రణాళిక**

56. 8వ ప్రణాళిక కాలంలో రాష్ట్రంలో అదనంగా జరిగిన విద్యుత్ ఉత్పత్తి?

జ: **1408 మెగావాట్లు**

57. ప్రైవేట్ రంగానికి ప్రాధాన్యం ఏ ప్రణాళికా కాలం నుంచి పెరిగింది? **జ: 8వ ప్రణాళిక**

**9వ ప్రణాళిక (1997–2002)**

58. 9వ ప్రణాళికలో నిర్ణయించిన లక్ష్యాలు?

జ: **పిల్లలందరికీ పౌష్టికాహారం, ప్రాథమిక విద్యను అందించడం, ప్రజా పంపిణీ వ్యవస్థను మెరుగుపర్చ డం.**

59. 9వ ప్రణాళిక పరివ్యయం?

జ: **₹29,943 కోట్లు**

60. 9వ ప్రణాళికలో కేంద్రం వాటా?

**జ:₹4,509 కోట్లు**

61. 9వ ప్రణాళిక మొత్తం ఖర్చు?

జ: **₹28,572 కోట్లు**

62. 9వ ప్రణాళికలో అత్యధిక కేటాయింపులు ఏ రంగానికి చేశారు?

**జ: విద్యుత్ రంగం (29.33 శాతం)**

63. 9వ ప్రణాళికలో రెండు, మూడో ప్రాధాన్యరంగాలు?

**జ: సామాజిక, కమ్యూనిటీ సేవలు (20.86 శా తం), నీటిపారుదల రంగం (19.28 శాతం)**

64. 9వ ప్రణాళికలో మొదట నిర్ణయించిన వృద్ధి రేటు? **జ: 7 శాతం**

65. 9వ ప్రణాళికలో నిర్ణయించిన వృద్ధిరేటును 7 శాతం నుంచి ఎంతకు తగ్గించారు?

**జ: 6.5 శాతానికి**

66. 9వ ప్రణాళిక వాస్తవంగా సాధించిన వృద్ధిరేటు? **జ: 5.5 శాతం**

67. 9వ ప్రణాళికలో అధిక ప్రగతి సాధించిన రంగాలు? **జ: పరిశ్రమలు, గనులు**

68. స్వాతంత్ర్యం సాధించి 50 ఏళ్లు (1997) పూర్తైన సందర్భంలో ప్రభుత్వం 7 ప్రాథమిక అంశాలపై దృష్టి పెట్టింది . అవి..?

**జ: 1. ప్రాథమిక విద్య 2. ప్రాథమిక వైద్యం**
**3. రక్షిత మంచినీరు 4. పౌష్టికాహారం 5. నివాస గృహాలు 6. రహదారుల నిర్మాణం 7.పేదరికం తొలగించడం (ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా)**

69. సాగునీటి సంఘాలు ఎప్పుడు ఏర్పాటు చేశారు? **జ: 1997, జూన్ (9వ ప్రణాళిక)**

70. వాటర్ షెడ్ పథకం ఎప్పుడు ప్రారంభమైంది?

**జ:1997, డిసెంబర్ (9వ ప్రణాళిక)**

71. క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రామ్ ఎప్పుడు ప్రారంభించారు? **జ: 1998 (9వ ప్రణాళిక)**

72. 'ఆదరణ పథకం'ఎవరికి ఉద్దేశించారు?

**జ:వృత్తి పనివారి అభ్యున్నతి కోసం 1998లో ప్రవేశపెట్టారు**

73. 'ముందడుగు' పథకం ఎవరికి ఉద్దేశించారు?

**జ:షెడ్యూల్ కులాల అభ్యున్నతి కోసం 1998లో ప్రవేశపెట్టారు.**

74. చేయూత పథకం లక్ష్యం?

**జ:వికలాంగుల అభ్యున్నతి. 1998లో ప్రవేశపెట్టారు.**

75. గిరిజనుల అభ్యున్నతి కోసం 1999లో ఏర్పాటు చేసిన పథకం? **జ: చైతన్య పథకం**

76. మైనార్టీల అభ్యున్నతికి 1999లో ఏర్పాటు చేసిన పథకం? **జ: రోష్ని పథకం**

77. మహిళలకు వంటగ్యాస్ కనెక్షన్‌లు కల్పించే 'దీపం పథకం' ప్రారంభమైన సంవ త్సరం? **జ: 1999**

78. పేదరిక నిర్మూలన కోసం 9వ ప్రణాళికలో ఏర్పాటు చేసిన పథకం?

**జ:వెలుగు (1999)**

79. భూగర్భ జలమట్టం పెంచడానికి 9వ ప్రణాళికలో ఏర్పాటు చేసిన పథకం?

**జ:నీరు-మీరు పథకం (2000లో)**

80. గర్భిణుల సుఖ ప్రసవానికి సంబంధించి ఏర్పాటు చేసిన పథకం పేరు?

**జ:సుఖీభవ (2000)**

81. ఎ.పి. విజన్ 2020ని ఎప్పుడు రూపొందిం చారు? **జ: 1999లో చంద్రబాబు నాయుడు**

82. ఎ.పి. విజన్ 2020 లక్ష్యాలు?

**జ:1. గ్రాస్ స్టేట్ డొమస్టిక్ ప్రొడక్ట్ (జీఎస్‌డీపీ)10 శాతం, 2.సంపూర్ణ అక్షరాస్యత, 3. సంపూర్ణ ఉద్యోగిత, 4. జనాభా వృద్ధిరేటు 2 శాతం నుంచి 1.5 శాతానికి తగ్గించడం**

83. విద్యుత్ సంస్కరణల చట్టం రూపొందిన సంవత్సరం? **జ: 1998**

84. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

**జ: 1999లో**

85. ఎ.పి. స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఏర్పడిన సంవత్సరం? **జ: 1998**

SAKSHI